## హౌసింగ్ సొసైటీకి ఎవరైనా డబ్బులు అడిగితే

# ఫిర్యాదు చెయ్యండి

## టీఎన్జీఓస్ బాధ్యులు అఫ్జల్ హసన్, సాగర్ పిలుపు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ మరియు యూనియన్ ప్రాథమిక సభ్యులను ఎవరైనా సొసైటీకి డబ్బులు అడిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేయాలని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్వీఎస్ సాగర్ పిలుపునిచ్చారు. టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ పదవీకాలం ముగిసి పర్సన్ ఇంచార్జి నియామకం జరిగిందనీ, ఈ విషయాన్ని గుర్తించాలని వారు కోరారు. ఈ విషయమై శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. హౌజింగ్ సొసైటీ 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా రిజిస్ట్రేషన్ లకు సంబంధించి ఎటువంటి అడ్డంకులు లేవు. చనిపోయిన సభ్యుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేరు పైన రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సొసైటీ మాజీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ఎన్ఓసి ల పేరుతో రిజిస్ట్రేషన్ అధికారులతో కలిసి ప్రాథమిక సభ్యుల నుంచి రూ.లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్టు కొంతమంది ప్రాథమిక సభ్యులు టీ ఎన్ జీ ఓ యూనియన్



జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈ విషయమై కొంతమంది ప్రాథమిక సభ్యులు టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హసన్ సాగర్ ల దృష్టికి తీసుకురాగా, ఇకనుంచి సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కానీ ఇతర వ్యక్తులు సదరు సొసైటీ ప్లాట్ ల రిజిస్ట్రేషన్ కొరకు ఎన్ఓసి అడిగితే కోపరేటివ్ శాఖ పర్సన్ ఇంచార్జి శృతి మహంకాళిని న సంప్రదించవల్సిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం. సొసైటీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లో ఎవరైనా సబ్ రిజిస్ట్రార్లు కానీ,మాజీ అధ్యక్షులు కానీ డబ్బులు అడిగిన ఎడల జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కి ,సహకార శాఖా అధికారులకు మరియు ఏసిబి(అవినీతి నిరోధక శాఖ) అధికారులకు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇవ్వగలరు.

మరో ముఖ్య గమనిక .. ఏలూరి శ్రీనివాసరావు ఏదైతే ఈరోజు పేపర్ లో సహకార పొదుపు సంఘం నియామకమని ఇచ్చారో, దానికి టీఎన్జీవో హౌజింగ్ సొసైటీకి ఎలాంటి సంబంధం లేదు.అది థ్రిఫ్ట్ సొసైటీ. హౌసింగ్ సొసైటీ తో దానికి ఎటువంటి సంబంధం లేదు కావున ప్రాథమిక సభ్యులు ఎటువంటి గందరగోళానికి గురికావద్దని కోరుతున్నామని టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్ వీ ఎస్ సాగర్ శుక్రవారం ఒక

# డా.వీరేశ్వర్‌కు నివాళులు



ఖమ్మం, కెరటం న్యూస్

ప్రముఖ మానసిక వైద్యనిపుణులు, సంకల్ప గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డా.బండ్ల వీరేశ్వర్ అకాల మృతికి ఖమ్మంలోని పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాద్‌నుండి డా.వీరేశ్వర్ పార్థీవ దేహాన్ని ఒక ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చిన సందర్భంగా ఖమ్మం నగర సమీపంలో వివిధ ప్రయివేటు ఆస్పత్రులకు చెందిన అంబులెన్స్‌లు భారీగా ఎదురేగి డా.వీరేశ్వర్ వాహనాన్ని ర్యాలీగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు డా.వీరేశ్వర్‌తో తమకు ఉన్న పరిచయాలను నెమరువేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. డా.వీరేశ్వర్‌కు నివాళులు అర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సీపీఐ(ఎంఎల్)



ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.బాగం కిషన్‌రావు, డా.సురేష్, డా. కావ్యచంద్, యాలమూడి, డా.గంగరాజు, డా.చైతన్య, డా.రవికుమార్, డా.సీతారాం, రాకేష్, డా. ఎం.నీరజ, సీ స్టార్ సంకల్ప, మాతృశ్రీ హాస్పటల్స్ వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు భారీ సంఖ్యలో హాజరై డా.వీరేశ్వర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.